తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

మంగళవారం 31 మార్చి 2026

పేజీలు : 8

## కాంట్రవర్సీ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు చేయాలి

○శాసనసభలో సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల వ్యవహరించిన తీరు దారుణం

○ఇలాంటి వారు అసెంబ్లీలో ఉండకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలి

○డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్



**కరీంనగర్ బ్యూరో, మార్చి 30 (జనంసాక్షి)** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో ప్రవర్తించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉందని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజు హుస్సేన్ మండిపడ్డారు. సీనియర్ ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు దారుణంగా ఉందని కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరును నిరసిస్తూ సిరాజు హుస్సేన్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి వ్యక్తులు శాసనసభలో ఉండడం ప్రమాదకరమని వెంటనే ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఒక చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలను చర్చించే పవిత్ర వేదిక అయిన అసెంబ్లీలో బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన స్థానంలో ఉండి, ప్రజా ప్రతినిధిగా ప్రవర్తన సరిగా లేకపోవడం బాధాకరమన్నారు. సీనియర్ నేతగా సీనియర్ ఎమ్మెల్యేగా పలుమార్లు మంత్రిగా పనిచేసిన కడియం శ్రీహరి పట్ల హవ భావాలు చేస్తూ కించపరచడం సరైనది కాదన్నారు. ఆయనకు వెంటనే బేషరతుగా కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిసారి కాంట్రవర్సీ చేయడం కౌశిక్ రెడ్డికి అలవాటుగా మారిందని పత్రికల్లో హైలెట్ కావడం రివాజ్ గా మారిందన్నారు. గతంలో గవర్నర్గా పనిచేసిన తమిళసై పట్ల చులకనగా మాట్లాడడం, ఎవరిని లెక్క చేయకపోవడం, ఇటీవల సిపి గౌష్ ఆలం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి నాయకుడు నైతిక విలువలను పాటిస్తూ, ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. కానీ ఇటువంటి ఘటనలు ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా చర్చించాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని కౌశిక్ రెడ్డికి సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని, కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని రాష్ట్రమంతా వ్యతిరేకిస్తున్నారని ప్రజలంతా తగిన గుణపాఠం చెబుతారని సిరాజు హుస్సేన్ పేర్కొన్నారు.

## కొండగట్టు అంజన్న ఉత్సవాలకు
# సర్వం సిద్ధం

### కలెక్టర్ బి.సత్యప్రసాద్




**మల్యాల మార్చి 30 (జనం సాక్షి )** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఏప్రిల్ 1వ తేదీ బుధవారం నుండి నుండి ఏప్రిల్ 3 తేది శుక్రవారం వరకు జరిగే శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లును సోమవారం రోజున జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను ప్రత్యక్షంగా సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూఉత్సవాలకు భారీ సంఖ్యలో దీక్ష స్వాములు భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు కాబట్టి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవికాలం దృష్ట్యా భక్తులకు తాగునీరు (చలి వేంద్రాలు),చలువ పందిళ్లు ఏర్పాటు చేశామని,ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని,వడదెబ్బ నివారణకు గాను ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు మిగతా 5లో

## మున్సిపల్ కమిషనర్ పై ఫిర్యాదు

**చొప్పదండి, మార్చి 30( జనం సాక్షి):**
చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని స్వంత పనులకు వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నేత తాడూరి శివకృష్ణ ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం సమర్పించిన వినతిపత్రంలో మున్సిపల్ పరిధిలో ప్రజా పనులకు వినియోగించాల్సిన సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించడం వల్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఇతర సిబ్బందిని కమిషనర్ వ్యక్తిగత పనుల కోసం తరచుగా పంపుతున్నారని, దాంతో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ వాహనాలు, ట్రాక్టర్, ఆటోలను కూడా ప్రజా పనుల కంటే ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బందిని ప్రజా సేవలకు మాత్రమే వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని బిజెపి నేత తాడూరి శివకృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ అశ్విని తనాజీ ని కోరారు.

## కాట్నపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**చొప్పదండి, మార్చి 30 (జనం సాక్షి):**
చొప్పదండి మండలం లోని కాట్నేపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , వార్డు సభ్యులు,అంబేద్కర్ సంగ నాయకులు మాజీ సర్పంచులు.ఉప సర్పంచులు ,మాజీ ఎంపీటీసీ గాజంగి రాములు, తార లక్ష్మణ్,పోలీస్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ స్వరూప ఏపీఎంసంపత్, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, జిపిఓ వీరేందర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల కేసులో 5 గురికి కఠిన శిక్ష

వార్తా లోపలి పేజీలో

## పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

### ఏఐఎఫ్ బి డిమాండ్

**కరీంనగర్ టౌన్ మార్చి 30 ( జనంసాక్షి )**
కరీంనగర్‌లో రెవెన్యూ క్లబ్, టీఎన్జీవో, ఎక్సైజ్ కాంప్లెక్స్‌లకు సంబంధించిన కోట్ల రూపాయల పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్‌ను తక్షణమే వసూలు చేయాలని ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రతి నెల లక్షల్లో అద్దె ఆదాయం వస్తున్నప్పటికీ ట్యాక్స్ చెల్లించకపోవడం అన్యాయమని ఆయన విమర్శించారు. సామాన్యులపై కఠిన చర్యలు తీసుకుంటున్న అధికారులు, ఈ కాంప్లెక్స్‌ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కాంప్లెక్స్‌లకు ఎలాంటి రాయితీలు ఇవ్వకుండా, పెండింగ్ బకాయిలను పూర్తిగా వసూలు చేసి, అవినీతి అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.






## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో
## ఏడాది కాలంగా నిరంతర అన్నదానం

### ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, మార్చి 30 (జనంసాక్షి) :**
మానవ సేవయే మాధవ సేవగా భావించి, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గత ఏడాది కాలంగా నగరంలో నిరంతరాయంగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సోమవారం రోజు వరకు (నేటితో) 365 రోజులు పూర్తి చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నగరంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్ ముఖ్య అతిథులుగా హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... పేద లకు సంవత్సర కాలంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి కార్యక్రమం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ మ్యడం శివకాంత్, ప్రెసిడెంట్ ముక్క శరత్ కృష్ణ, బట్టు వినోద్, క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య నర్సింగ్ హోమ్ ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవం

### హాజరైన మృత్యుంజయం.. సర్పంచ్ మల్లు గారి పద్మ.



**గంభీరావుపేట మార్చి 30 (జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదిత్య నర్సింగ్ హోమ్ ప్రైవేట్ హాస్పిటల్ ను ప్రారంభోత్సవానికి మాజీ శాసనస భ్యులు కటకం మృ త్యుంజయం ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ . కలిసి ఆదిత్య హాస్పిటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం ఏర్పాటు చేయడం శుభ సూచకమని ఈ మండల ప్రాంతంలో ఎంబీబీఎస్ వైద్యులు లేక కామారెడ్డి సిద్దిపేట సిరిసిల్ల హైదరాబాద్ దూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇక్కడ మండల ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ల్యాబ్ టెస్టులు ఎంబిబిఎస్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటారని ఇట్టి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని మంచి వైద్యం చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. ఆదిత్య హాస్పిటల్ యజమాన్యం కటకం మృత్యుంజయం గ్రామ సర్పంచ్ పద్మను పాలకవర్గ సభ్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్. ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు పిట్ల శ్రీమతి . రాజనర్స్. స్వామి. ప్రశాంత్. పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టి కార్మికులకు లేబర్ రిజిస్ట్రేషన్ కార్డులు

### తీసుకోవాలి మండల తహసీల్దార్ దత్తాద్రి



**ఎడపల్లి, మార్చి 30 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో నివసిస్తున్న ఇటుక బట్టి కార్మికులకు లేబర్ రేషన్ కార్డులను తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలను పొందాలని ఎడపల్లి మండల తహసిల్దార్ దత్తాద్రి కోరారు. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇటుక బట్టి యజమానులు, మీ సేవా నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దత్తాద్రి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఈ శ్రమ్ కార్డుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందించే కార్డు ద్వారా ఇటుక బట్టి కార్మికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇన్సూరెన్స్ పథకాలతో పాటు సంక్షేమ పథకాలు సైతం అవకాశం ఉందని అందువల్ల ఇటుక బట్టి కార్మికులు తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకొని కార్డులు పొందాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే ఇటుక బట్టి యజమానులపై చర్యలు తప్పవని తహసీల్దార్ దత్తాద్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనూష, మండల ఆరోగ్య అధికారి డాక్టర్ వినీత్ రెడ్డి, మండల అధికారులు, ఇటుక బట్టి యజమానులు, మీ సేవా నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహం నూతన భవనాన్ని ప్రారంభించడానికి సిద్ధం చేయాలి



**గోదావరిఖని, జనంసాక్షి ;**ఎస్సి బాలికల వసతి గృహం నూతన భవనాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఆదేశించారు. ఎన్ టి పి సి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులు రూ 2.14 కోట్లతో పాత మునిసిపల్ కార్యాలయం ప్రక్కన కొత్తగా నిర్మించిన భవనాన్ని ఎన్ టి పి సి , మునిసిపల్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం పూర్తయిన నేపథ్యంలో విధ్యార్థులకు అవసరమైన మంచాలు , పరుపులు , ఫర్నిచర్ ఇతర సామాగ్రి తోపాటు నీటిని శుద్ధి చేసే యంత్రం కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. త్వరలో ఎంఎల్ఏ చేతులమీదుగా ప్రారంభించి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ వసతి గృహం ప్రారంభంతో సుమారు 160 మంది ఎస్ సి విద్యార్థినులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ సంధర్భంగా పలువురు కార్పొరేటర్లు , ఎన్ టి పి సి హెచ్ ఆర్ మేనేజర్లు విజయ్ కుమార్ షిక్దర్ , యుగంధర్ రావు , కార్తీక్ , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలి

### ఎడపల్లి సహకార మహాజన సభలో రైతుల డిమాండ్



**ఎడపల్లి, మార్చి 30 ( జనంసాక్షి ) :** యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న యూరియా యాప్ ను వెంటనే తొలగించి సాధారణ స్థితిలో యూరియాని అందించాలని అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఎడపల్లి సహకార సంఘం మహాజన సభ పర్సన్ ఇంచార్జి కొత్తూరు రమావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు సంఘం కార్యదర్శి రాజారాం సంఘం జమా ఖర్చులను రైతులకు చదివి వినిపించగా రైతులు ఆమోదించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అందువల్ల వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ను వెంటనే తొలగించాలన్నారు. అంతేకాకుండా మహిళా సంఘాలకు కేటాయిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కష్టాలు తప్పడం లేదని అందువల్ల వారి స్థానంలో సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతుల కోరారు. ఈ మేరకు రైతుల వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పరిసర ఇంచార్జి కొత్తూరు రమావతి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి రాజారాం, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామ చం దర్, ధర్మారం సర్ప ంచ్ సుందు కిషన్, మాజీ సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, రైతులు బంజ కామప్ప, మల్లెపూల శ్రీనివాస్, కంజర్ రామకృష్ణ, గుంజరి రెడ్డి, పోల మల్లారెడ్డి, కంచరి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సిబ్బంది ప్రభాకర్, సాయిలు, జగన్, గంగాధర్, రైతులు పాల్గొన్నారు.

## కళాకారులు చరిత్ర.. సంస్కృతి.. సంప్రదాయాలను ముందు తరాలకు అందించే వారధులు

### ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్



గోదావరిఖని, జనంసాక్షి :
కళాకారులు చరిత్ర, సంస్కృతి–సాంప్రదాయాలను ముందు తరాలకు అందించే వారధులని జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరై విభిన్న రంగాలలో విశేష సేవలందిస్తున్న ఎంపిక చేయబడిన ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ కళలు, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తాయని అన్నారు. మన ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, పలు కళలలో నిష్ణాతులైన జాతీయ, అంతర్జాతీయ స్థాయి కళాకారులు మన పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నారన్నారు. శాస్త్రీయ సంగీతం, నృత్యాలు సంస్కారవంతంగా ఉంటాయని, వాటిపట్ల ఆసక్తి కలిగేలా కళాకారులను, పిల్లలను ప్రోత్సహించాలన్నారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచి, ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కళాకారుల ఆట, పాట, మాట కీలక భూమిక పోషించాయన్నారు. ఈ ప్రాంతంలో కళాకారులకు కొదవలేదని, వారి ప్రదర్శనలకు వేదికలేక దాదాపు ఇరవై, ఇరవై ఐదు సంవత్సరాలుగా కళాకారులు ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్ ను ఆశ్రయిస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2004లో నాటి మున్సిపల్ చైర్మన్ దివంగత బడికెల రాజలింగం హయాంలో కళాభవన్ నిర్మాణానికి బీజం పడినప్పటికీ, అది నేటికీ పూర్తి కాలేదన్నారు. ఈ ప్రాంతంలో కళాభవన్ నిర్మించాలన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సంకల్పంతో రెండు సంవత్సరాలలో అధునాతన కళాభవన్ ను నిర్మించి కళాకారులకు అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ వచ్చాయన్నారు. ఖాళీ అవుతున్న రామగుండం, గోదావరిఖని నగరాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కృషి చేస్తున్నారని, 800 మెగావాట్ల కొత్త పవర్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. వేలకోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి, రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు ప్రజలంతా సహకరించాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతానికి చుట్టూతా ఉన్న పరిశ్రమలతో నగరం కాలుష్యమయంగా మారుతోందని, ఆ కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛ రామగుండంగా మార్చడం కోసం మొక్కలు నాటాలన్నారు. మన ఇల్లును శుభ్రంగా ఉంచుకున్నట్లు నగరాన్ని కూడా స్వచ్ఛంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికెదిగిన సంకె రాజేష్ మన ప్రాంతంలో విభిన్న రంగాలలో రాణిస్తున్న ప్రతిభావంతులకు ఉగాది, నల్లవజ్రం పురస్కారాలు ప్రదానం చేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షులు సంకె రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు దాసరి సాంబమూర్తి, చక్రపాణి, ఏఆర్ ఏసీపీ చల్లా ప్రతాప్, సాంస్కృతిక సారథి రాష్ట్ర సలహా మండలి సభ్యులు అంతడ్పుల నాగరాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి, ఎన్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్, సినీ నిర్మాత, దర్శకులు నరేష్ వర్మ, ఆర్జీ వన్ సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్, చీకటి అంజయ్య, గజెల్లి రాజలింగు, పెద్దుల్ల శ్రీనివాస్, తూము నర్సయ్య, పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు పాల్గొనగా, కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

# సీపీఆర్ పై విద్యార్థులకు అవగాహన



**ముత్తారం మార్చి 30(జనంసాక్షి)** ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బృందం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు గుండెపోటు వచ్చినపుడు చేయాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు రాజశేఖర్ రెడ్డి, కొట్టె కుమార్, స్వాతి కలసి మాట్లాడుతూ గుండెపోటు వచ్చినపుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడటానికి 108 వాహనానికి ఫోన్ చేసి వ్యక్తిని పిలిచినప్పుడు స్పందన లేకున్నా..వ్యక్తి శ్వాసను పరిశీలించి వెంటనే సీపీఆర్ చేయాలని సూచించారు. ఇందుకోసం సీపీఆర్ మ్యాన్ కిన్ బొమ్మ ద్వారా విద్యార్థుల ఎదుట సీపీఆర్ చేసి చూపించారు. సీపీఆర్ విధానం ద్వారా చావుబతుకులో ఉన్న వ్యక్తిని బతికించవచ్చులుని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి, పాఠశాల చైర్మన్ శారద, ఫార్మసిస్ట్ రఘు, సమ్మయ్య , ఉపాధ్యాయులు, వైద్య బృందం తోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సహారా ఇండియా గ్రూప్ ఖాతాదారులకు షరతులు లేకుండా డబ్బులు చెల్లించాలి

### సిపిఐ మండల కార్యదర్శి కోడం వేణు



**తంగళ్ళపల్లి మార్చ్ 30 (జనం సాక్షి).** సహారా ఇండియా గ్రూప్ కంపెనీలలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు తిరిగి ఇవ్వాలని తంగళ్ళపల్లి మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సోమవారం రోజున తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కు సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన ఖాతాదారులందరికీ డబ్బులు చెల్లించి న్యాయం చేయాలని తాసిల్దార్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక తెలియజేయాలని వినతి పత్రం అందించడం జరిగిందని అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని అధిక వడ్డీ వస్తుందని కోట్లాది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందని తెలిపారు. 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రత రాయ్ మరణించిన అనంతరం కంపెనీ మూతపడడంతో డబ్బులు డిపాజిట్లు చేసి గడువు ముగిసిన కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించడం లేదు. దీంతో ఖాతాదారులు కోర్టులో కేసు వేగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆ కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి సంస్థ ద్వారా డబ్బులు జమ చేసి వారందరికీ ఒక సంవత్సరంలోపు చెల్లించాలని ఆదేశించింది. బాధితులు డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు,షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన ఖాతాదారులకు పదివేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారికి అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. డబ్బులు డిపాజిట్ చేసి నా వారందరికీ సహారా ఆఫీసులో చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయారని అన్నారు. ఇప్ప టికై నా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేదంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులు అందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు లక్ష్మణ్, మూశం శంకర్, సందుపట్ల పోచమల్లు,కోడం వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



**చిగురుమామిడి మార్చి30 (జనంసాక్షి):** పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,గ్రామంలోని ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత కాలనీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్ ఐ తారా దేవితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు. దళితులను కులం పేరుతో దూషించడం,వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని,ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు.పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు.ప్రతి నెల చివరి రోజున గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం,కుల వివక్షత, అత్యాచారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.కాలనీలో తాగునీరు.రహదారులు,విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. కులాంతర వివాహం చేసుకున్న గడ్డం మహేందర్ దంపతులకు సర్పంచ్ సంపత్ రెడ్డి 25కిలోల రైస్ బ్యాగ్ ను అందజేసి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, వార్డు సభ్యులు మంద లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద కిష్టయ్య ,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,జిపిఓ గడ్డం అంజయ్య, ఉపాధ్యాయులు ముద్రకోల మురళి,హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు బొట్ల కొమురయ్య, మంద మల్లయ్య, మంద మొగిలయ్య, బొట్ల ముండయ్య,జిల్లెల్ల పోచయ్య, విట్టలయ్య,బొట్ల సంపత్,బొట్ల రమేష్,గడ్డం శంకరయ్య,బొట్ల శ్రీకాంత్,జిల్లెల సంపత్,అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లింగాలలో పౌర హక్కుల దినం




**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం నాగారం (లింగాల) గ్రామంలో తాసిల్దార్ వాసంతి ఆధ్వర్యంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజలు తమ బాధలు అధికారులతో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ విజిలెన్సీ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ ఇరుగురాల భాగ్యలక్ష్మి గ్రామ ప్రజలను అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీలను దూశించిన కఠిన శిక్షలు తప్పని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకోసం రాసిన చట్టాలని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్, గ్రామ సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, మండల విద్యాధికారి విజయ్ కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రామకృష్ణ, ఏఎస్ఐ ఖలీల్ ఖాన్, జిపిఓ జ్యోతి, పంచాయతీ సెక్రటరీ అల్లి. రామ్మోహన్, వార్డు సభ్యులు బొంకూరీ సురేష్, సాగి.యుగంధర్ రావు, చిప్పకుర్తి. కొమురమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి రాజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, కోశాధికారి. పొనగంటి రవి, అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీ మెంబర్ రామగిరి రమేష్, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## సీసీ రోడ్లతో గ్రామాల రూపురేఖల్లో మార్పు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం



**ముత్తారం మార్చి 30(జనంసాక్షి )** సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల రూపురేఖల్లో మార్పు వస్తుందని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం అన్నారు.ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో సీడీపీ నిధులు రూ.10లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి స్థానిక సర్పంచ్ చొప్పరి సంపత్ కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్లు తెలిపిపారు.అంతేకాకుండా రాబోయే రోజులలో మరిన్ని నిధుల తో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ అంబటి చెంద్రమోగిలి,సింగిల్ విండో చెర్మన్ అల్లాడి యాదగిరి రావు,సర్పచుల ఫోరమ్ అధ్యక్షులు బియ్యని శివకుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు ఎదవేన సంపత్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,ఉప సర్పంచ్ బోడ శ్యామల వార్డు సభ్యులు బోడ లక్ష్మి నాగ భూషణం,నీలం రాజేందర్,బత్తుల గట్టయ్య, ఇనుముల స్రవంతి,దాసరి సతీష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ బాపు,యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కారుపకాల శ్రీకాంత్,ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు కొల విజయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి రవీందర్ సీనియర్ నాయకులు,పీక శంకర్, బొందాలు,ముంజల లాస్మయ్య,ఎర్ర శ్రీనివాస్,సోతుకు రాజేందర్,ఇనుముల ప్రదీప్,బోడ శ్రీనివాస్,కోట వీరేషం,భూషణవేనా,మధుకర్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన చెందిన బెజ్జాల ఉపేందర్ కు లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. ఉపేందర్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్‌కి ఘన సన్మానం



**మంథని, ( జనంసాక్షి ):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మామిడాల కరుణాకర్ కి 38 సంవత్సరాల సేవ తర్వాత ఈ నెల 31న పదవీ విరమణ సందర్భంగా సోమవారం ఘన సన్మానం జరిగింది. ఎంపీడీవో జీ.తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కే.నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బోయ వెంకటస్వామి, జిల్లా ఎంపీడీఓలా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, జిల్లా యంపీఓలా అధ్యక్షులు అనిల్ రెడ్డి, జిల్లాస్థాయి, మండల అధికారులు, అంతర్గాం మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొని, కండువాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను కొనియాడుతూ, వారి విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడిక్యాల హరీష్ లు వారి సంఘ కార్యకలాపాలలో కరుణాకర్ సేవలను కొనియాడి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా బహూకరిస్తూ, మిఠాయి తినిపించి, చేనేత కండువాకప్పి గోదావరి-కరుణాకర్ దంపతులను ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

## కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ



**గంభీరావుపేట మార్చి 30 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ షెడ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం సోమవారం రోజు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్. ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు హమీద్. అధికారులు కలిసి భూమి పూజ చేశారు. కూరగాయల మార్కెట్ షెడ్ నిర్మాణానికి ఈజీఎస్ ద్వారా 10 లక్షలు గ్రామపంచాయతీ నిధుల ద్వారా 5 లక్షలు మొత్తం 15 లక్షల వ్యయంతో మార్కెట్ షెడ్ నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రభుత్వానికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ మాట్లాడుతూ రోజు ఇతర గ్రామాల నుంచి వచ్చి కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు. కూరగాయల షెడ్డు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ అమ్ముకుంటున్నారు. వారికోసం పాలకవర్గ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు ఈ నిధులకు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి. అజ్మతుల్లా హుస్సేన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్. ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు ఏపీఓ అరుణ . వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హున్సలో పౌర హక్కుల దినోత్సవం

### అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



**బోధన్, మార్చి 30 ( జనంసాక్షి ) :** సాలూర మండలం హున్స గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎస్సీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని అందులో భాగంగానే నేడు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. గ్రామంలో కుల వివక్షకు ఎవరైనా గురైతే వెంటనే సమాచారం అందించాలని వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో రెండు గ్లాసుల విధానాలు కొనసాగితే సహించేది లేదన్నారు. ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేంద్ర కుమార్, సర్పంచ్ శివ కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాస్ హున్స, మందర్న గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మందర్న సర్పంచ్ రావుబా గంగాధర్, కార్యదర్శి సుద్ద శ్రీనివాస్ ఉన్నారు.

## ఐకెపి కేంద్రానికి స్థలం కేటాయించాలి



**ముస్తాబాద్ మార్చి 30 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గోపాలపల్లి లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం, గ్రామపంచాయతీ భవనానికి స్థలం కేటాయించడం కొరకు గ్రామ సర్పంచి ముఖ్య సునీత గురు బాబు ఆధ్వర్యంలో గ్రామసభలో తీర్మాని ంచినట్లు తెలిపారు. గ్రామ శివారులోని సర్వేనెంబర్ 1018 లో ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమిని గోపాల్ పల్లె ప్రజలకు ఉపయోగపడేలా అర్బన్య అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే కొంత భూమి అన్యక్రాంతమైందన్నారు. గోపాలపల్లి ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచి పాలకవర్గం ప్రభుత్వాన్ని కోరారు

### నామాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థికి రాష్ట్ర స్థాయి బహుమతి



**ముస్తాబాద్ మార్చి 30 (జనం సాక్షి)**రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ ఎస్ ఎల్ టి ఏ టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో ముస్తాబాద్ మండలం రామాపు రం ఆదర్శ పాఠశాల విద్యార్థిని వేదునూరి శ్రీనిధి విజేతగా నిలిచింది. 2025 నవంబర్ డిసెంబర్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో శ్రీనిధి ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్రస్థాయిలో ఎంపికైంది. హనుమకొండలో సంస్థ వారు 2000 రూపాయలు. నగతు జ్ఞాపక, ప్రశంసపాత్రం అందించారు

# జీడికే. సిహెచ్ పిలో హెచ్ఎంఎస్ ద్వారా సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్ జే-1 ఏరియా సిహెచ్ పిలో హెచ్ఎంఎస్ కోశాధికారి దుర్గం శ్రీనివాస్ ,పిట్ కార్యదర్శి దేగల వరప్రసాద్ రావు ఆధ్వర్యంలో సోమవారం ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ,వైస్ ప్రెసిడెంట్ ఆరేల్లి పోషం హాజరురైయ్యారు. ఈ సందర్భంగా సి హెచ్ పి లో ఉన్న పలు సమస్యలపై వారు మాట్లాడారు.కోల్డ్ టెస్ట్ బాగా లేస్తుందనీ, వాటర్ స్ప్రే చేయడం లేదన్నారు. డంపు చేసే బంకర్ లో స్పింక్లర్ తో వాటర్ స్ప్రేయింగ్ చేయాలని, లారీలు అన్లోడ్ చేసే ముందు లారీలకు వాటర్ కొట్టాలన్నారు.బంకర్లో పోసేటప్పుడు వాటర్ కొట్టాలని, తప్పకుండా 100% వాటర్ స్ప్రేయింగ్ చేయించాలన్నారు. కార్మికులకు ఛార్జ్ షీట్లు, సస్పెండ్లు చేస్తామని బెదిరింపులు అమానుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పని విధానాలు చెప్పి చేయించాలనీ, కానీ పని ఒత్తిడి చేయరాదన్నారు.ఎలక్ట్రీషియన్, ఫిట్టర్స్, సూపర్ వైజర్స్ తక్కువ ఉండడం వలన పనిచేస్తున్న కార్మికుల వద్ద సూపర్వైజింగ్ లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.డిష్ బ్యాచ్ కావాల్సిన రేక్స్ చేయలేక పోతున్నారన్నారు.సేఫ్టీ కి సంబంధించి మేనేజ్మెంట్ పై విషయాలను గమనించి సిహెచ్ పి.1లో కావలసిన మెటీరియల్స్ , సూపర్వైజర్ లను ఇవ్వాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న మెడికల్ బోర్డును పునరుద్ధరించాలని కోరారు. డిస్మిస్ కార్మికుల సమస్యకు పరిష్కారం చూపించాలని తెలిపారు.ద్వారా సమావేశంలో సిహెచ్ పి సహాయ పిట్ కార్యదర్శి మురళీధర్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి నాగేందర్, జీడీకే-1 సహాయ పిట్ కార్యదర్శి మల్లేశ్, ఎండి మహమ్మద్, బట్టు ప్రసాద్, ప్రైవేట్ సెక్యూరిటీ హెచ్ఎంఎస్ నాయకులు జి.సంతోష్, మధు, కృష్ణ, సంపత్, టి.మధు, శ్రీనాథ్, కార్మికులు పాల్గొన్నారు.

## నగర సుందరీకరణ లక్ష్యంగా ముందుకు సాగుతున్న మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి :**నగర సుందరీకరణే లక్ష్యంగా మురుగు నీటి కాలువలను శుభ్రం చేయించే పనిలో రామగుండం నగర నగర మేయర్ మహంకాళి స్వామి గారు నిమగ్నమయ్యారు.శనివారం నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పైప్ లైన్ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ పూర్తి చేయించిన మేయర్ గారి అదే తరహాలో మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు పనులను కూడా పర్యవేక్షిస్తున్నారు. సోమవారం తెల్లవారు ఝామున నే కార్యరంగం లోకి దిగారు . నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ప్రదాన రహదారి వెంబడి పారుతున్న పెద్ద మురుగు నీటి కాలువలో జె సి బి యంత్రం సహాయంతో పూడిక తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్ర స్థాయిలో దగ్గరుండి సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ కాలువ శుభ్రం చేయించారు. తొలగించిన పూడికను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్టర్ ద్వారా తరలించే ఏర్పాట్లు చేయించారు. ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన పూడికను తొలగించడంలో కాలువ సాఫీగా ప్రవహిస్తున్నది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్

**ముస్తాబాద్ మార్చి 30 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు అయిన చేపూరి సందీప్ 51000, తౌటి ఎల్లయ్య 24000, నాంపల్లి కల్పన 24000, దేశెట్టి వెంకట రాములు 22000,జంగా లక్ష్మీనారాయణ వార్డు మెంబర్ 32500, రూపాయలు,మొత్తం. 153500, రూపాయల చెక్కులను ఈ రోజు లబ్ధిదారులకు అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ-శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమేని రాజు , కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ పెద్దిగారి శ్రీనివాస్, ముస్తాబాద్ మాజీ సర్పంచ్ ఓరగంటి తిరుపతి, తోట ధర్మేందర్, మామిండ్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కేసుగాని చంద్రమౌళి,ఆది శేఖర్, రాయమల్లు, హరిబాబు, మరియు గ్రాముల ప్రముఖులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మంచినీటి వసతి కల్పించిన సర్పంచ్ మంజుల రాజు



**రుద్రంగి మార్చి 30 (జనం సాక్షి)**రుద్రంగి మండలంలోని అడ్డ బోర్ తండా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం మరియు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, పాఠశాల ఆవరణలోనే ప్రత్యేక మంచినీటి నల్లాలను సర్పంచ్ గుగులోతు మంజుల రాజు ఏర్పాటు చేశారు.గతంలో మధ్యాహ్న భోజనం తర్వాత విద్యార్థులు తమ ప్లేట్లు, చేతులు కడుక్కోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని, ముఖ్యంగా బాత్రూమ్ వద్దకు వెళ్లి చేతులు కడుక్కోవాల్సి వచ్చేదని ఉపాధ్యాయులు, గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని గ్రహించిన సర్పంచ్,తక్షణమే స్పందించి పాఠశాల ప్రాంగణంలో నల్లా వసతిని ఏర్పాటు చేయించారు. ప్రజాప్రతినిధులు ఇలాగే ప్రజా సమస్యలపై సానుకూలంగా స్పందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.విద్యార్థుల కోసం తీసుకున్న ఈ చొరవపై గ్రామ ప్రజలు సర్పంచ్ మంజుల రాజు ను అభినందించారు.

## మల్లెపల్లిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం మల్లెపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 10 లక్షలతో గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మల్లెపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులకు సర్పంచ్, పాలకవర్గ సభ్యులతోపాటు గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాలువ నీటి అడ్డంకితో వ్యవసాయ కష్టాలు

చందుర్తి ( జనం సాక్షి ) :
ఓ వైపు రైతులు వేసవి కాలంలో భూగర్భ జలాల్లో నీరు ఎండిపోయి వ్యవసాయానికి నీరు అందక ఇబ్బంది పడుతుంటారు. కానీ మండలంలో రైతుల మధ్య సమన్వయ లోపంతో మండల కేంద్రంలోని రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే చందుర్తి - మోత్కూరావుపేట రహదారికి అనుకొని ఉన్న డ్యామ్ నుండీ రెండు కాలువల ద్వారా ఓ వైపు చందుర్తి ధర్మసాగర్ చెరువులోకి,మరోవైపు కాలువ ద్వారా మల్యాల గ్రామానికి సాగు నీరు అందిస్తుండగా చందుర్తి వైపుకు వెళ్లే కాలువ ద్వారానికి అడ్డుగా కొందరు తుంగ, గడ్డి, బండరాళ్లు వేస్తూ నీరు చెరువులోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై చందుర్తి గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్బంపై రైతులు గత మూడు, నాలుగు సంవత్సరాలుగా వేసవి కాలంలో వరి పొలానికి నీరు అవసరమై ఎన్నో ఇక్కట్లు పడుతుంటే డ్యామ్ లో ఉన్న నీరు విడుదల చేసే సమయానికి కొందరు



రాత్రి వేళల్లో చందుర్తి వైపు వెళ్లే నీటి దారిని అడ్డుకుంటున్నారని తద్వారా ఇటు భూగర్భ జలాలు ఎండిపోగా కాలువ నీటిపై ఆశలు పెట్టుకునే సమయాన ప్రతిసారి కొందరు కావాలనే అడ్డంకి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గతంలో రాత్రి వేళల్లో వంతుల వారీగా నీటిని అడ్డుకోకుండా కావలి కాస్తూ నిద్ర లేని రాత్రులు గడిపారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్థానిక నాయకులు కలుగజేసుకొని సమన్వయం చేసే విధంగా చూస్తామని చెప్పి ఆ విషయాన్నీ మర్చిపోయారని, సంబంధిత అధికారులు కాలువ నీటిని అడ్డుకునే వారిపై చర్యలు తీసుకొని చెరువులోకి నీటిని విడుదలకు కృషి చేయాలని కోరుతున్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనంసాక్షి):**
కామారెడ్డి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో దేవునిపల్లి పోలీసు పరిధిలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్ లో సోమవారం సోమవారం అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బి చైతన్య రెడ్డి, హాజరయ్యారు. కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రక్కన గల దాబాలు, హోటల్స్, పంచర్ షాప్స్ మరియు ఆటో డ్రైవర్లు, సబ్ డివిజన్ పోలీస్ సిబ్బంది పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా చైతన్య రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ఏమి చేయాలి, ప్రమాదం జరిగినప్పుడు ఉండేటటువంటి గోల్డెన్ అవర్ లో ఎం చేయాలి, మరియు



సి.పి.ఆర్ ఎలా చేయాలి అనే అంశం పై మెడికల్ ఆఫీసర్స్, మరియు నేషనల్ హై వే అథారిటీ కి సంబంధించి అధికారులు వివరించటం జరిగింది. మరియు కార్యక్రమం లో పాల్గొన్న వారితో సి.పి.ఆర్ లైవ్ డెమో చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రూరల్ సిఐ రామన్, భిక్నూర్ సి.ఐ సంపత్,దేవునిపల్లి, రాజంపేట, దోమకొండ, మాచారెడ్డి, రామారెడ్డి ఎస్.ఐలు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఉత్సవాలకు సర్వం సిద్ధం

అందుబాటులో ఉంచుతూ,108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించామని తెలిపారు.దేవాలయం పరిసర ప్రాంతాల్లో 64 సీసీ కెమెరాలతో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.హెల్ప్ సెంటర్, ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలు 6 ప్రదేశాల్లో ఏర్పాటు, ప్రత్యేక స్థలాల్లో భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక టెంట్ ల ఏర్పాటు,మెట్ల దారి మార్గంలో లైటింగ్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.దీక్ష విరమణ, ప్రసాదాల కౌంటర్ ల వద్ద క్యూ లైన్ల వద్ద బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జయంతి ఉత్సవ రోజుల్లో నిరంతరంగా 24 గంటల విద్యుత్ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. కోనేరు యందు ఎప్పటికప్పుడు నీరు నింపుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు మరియు దీక్ష స్వాముల సౌకర్యార్థం వేములవాడ జగిత్యాల మరియు కరీంనగర్ నుండి ప్రత్యేకంగా బస్సుల నడుపనున్నట్లు తెలిపారు.దేవస్థానం పరిధిలో మరియు గుట్ట కింద గల వీధులలో పారిశుధ్య సిబ్బందిని అవసరం మేరకు కేటాయించి నిరంతరం శానిటేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఆయా విధులు కేటాయించిన అధికారులకు వసతులు కల్పించిన చోటే బస చేసి అప్పగించిన విధులను భాద్యతగా నిర్వర్తించి జయంతి ఉత్సవాలు ఘనంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్,ఆర్డీవో మధుసూదన్,డిపివో మదన్ మోహన్,ఆలయ ఈవో అంజనా రెడ్డి,సర్పంచ్ ఆదిరెడ్డి,ఎమ్మార్వోలు,ఎంపిడివోలు,సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాచాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

**శంకరపట్నం మార్చి 30 (జనంసాక్షి):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని శంకరపట్నం



మండలం కాచాపూర్ లో గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ప్రతి నెల చివరి తేదీలలో నిర్వహించె ఈ కార్యక్రమంలో పౌరుల హక్కులు అంటరానితనం,అస్పృశ్యత, కుల వివక్ష నిర్మూలనకు ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి కుల వివక్ష అంటరానితనం అస్పృశ్యత లేదని అందరూ అన్నదమ్ముల వలే కలిసిమెలిసి ఉంటారని గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్, ఆర్ ఐ రాములు, ఎస్ఐ శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఊకంటి మధుకర్, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు మాతంగి లలిత, స్వరూప, ఎలుక ఐలయ్య, టిఎవైఎస్ మండల అధ్యక్షుడు ఓదెలు, దళిత సంఘాల నాయకులు కోడూరి సమ్మయ్య, దామెర అశోక్, కనుకుట్ల శంకర్, నరసయ్య, కనుకుట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

## -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి):**
సమాచార హక్కు చట్టంపై అవగాహన ఎంతైన అవసరం ఉందని ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం జీఎం కార్యాలయంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడంలో సమాచార హక్కు చట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సామాన్య పౌరులకు ఈ చట్టంపై అవగాహన కల్పించేందుకు యునైటెడ్ ఫోరం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ప్రతి ఉద్యోగి, పౌరుడు చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం, సంస్థాగత పనుల్లో పారదర్శకతకు ఆర్టీఐ ఒక ఆయుధం వంటిదన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అందరికీ ఈ చట్టంపై అవగాహన కల్పించాలని ఫోరం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ సభ్యులు ఎస్. వెంకటేశ్వర్లు, శనిగారపు నాగేశ్వర్, సూర్యశ్యామ్, అధికారులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి : ఎం ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనం సాక్షి)**
కామారెడ్డి. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా రెండవ మహాసభ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పెన్షనర్ కార్యాలయంలో సోమవారం విజయవంతంగా జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. మహాసభ అధ్యక్ష వర్గంగా ధరావత్ మోతిరామ్ వ్యవహరించారు. మహాసభను ఉద్దేశించి తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్, ధరావత్ మోతిరాం,కాత్రుత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ. కామారెడ్డి జిల్లాలో గిరిజనులు అత్యధికులుగా ఫారెస్ట్ భూములను సాగుచేస్తూ గత 40 సంవత్సరాల నుంచి జీవిస్తున్నారు అయినా వారికి చట్టం కింద ఫారెస్ట్ భూములకు పట్టాలి ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బందుల గురి చేస్తున్నారు షేర్ శంకర్ తండా తాడ్వాయి మండలం జగదంబ తండా రామారెడ్డి మండలం భూములను ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరుగుతుంది. తాడ్వాయి మండలంలో గుడిసెలను కూల కొట్టడం జరిగింది వాటిని వెంటనే నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి. రెండో దఫా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఫారెస్ట్ భూములను సాగు చేసుకునే గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని వారు



డిమాండ్ చేశారు. ఇచ్చినటువంటి పట్టాలకి బ్యాంకు రుణాలు ఇవ్వకుండా అధికారులు ఆఫీసుల చుట్టూ తిప్పుతూ కాలయాపన చేస్తూ గిరిజలను మోసం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి గిరిజనులకి ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని అన్నారు. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాల నిర్వహిస్తామని వారు మహాసభ ఉద్దేశించి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు గ్రామీణ ప్రాంతాలకు తగ్గిస్తూ వస్తున్నారని, కేటాయించిన నిధుల్లో 25% కూడా ఖర్చు చేయకుండా గిరిజనులకు నష్టం చేస్తున్నారని రాజ్యాంగం కల్పించినటువంటి ఆర్టికల్ 5, 6. సంపూర్ణంగా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, సిఐటియు చంద్రశేఖర్, రైతు సంఘం మోహన్, దేవి సింగ్, కిషన్, నారాయణ, వసంతరావు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామారెడ్డి గిరిజన సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవాధ్యక్షులు కె ప్రకాష్. అధ్యక్షులుగా బానావత్ రవి నాయక్ ప్రధాన కార్యదర్శి ధరావత్ మూతిరాం ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ సహాయ కార్యదర్శిలుగా గణేష్ నాయక్, తో పాటు కమిటీ సభ్యులు కమిటీ ఎన్నికయింది. దేవి సింగ్ నాయక్, కిషన్ నాయక్, నారా నాయక్, నారాయణ నాయక్, సురేందర్ నాయక్, సంతోష్ నాయక్, లాక్ నితిన్ నాయక్. ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.



# ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాలపై విచారణ సమగ్రవంతంగా జరగాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 30 (జనం సాక్షి)**



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మినీ సమావేశ మందిరంలో సోమవారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యం లో పిసిఆర్ చట్టం,టివి 1955, ఎస్సీ ఎస్టీ చట్టం,1989 అమలును సమీక్షించేందుకు జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాల నివారణ, కేసుల విచారణ ప్రగతి, బాధితులకు అందిస్తున్న సహాయం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా 2026 మార్చి 26 నాటికి ఎస్సీ ఎస్టీ బాధితులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల స్థితి సమీక్షించి, మార్చి 17 నాటికి ఎస్సీ ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని కేసులు ఇంకా విచారణలో పెండింగ్ లో ఉన్నట్లు గుర్తించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీలపై జరిగిన అఘాయిత్యాల కేసుల విచారణ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రత్యేక కోర్టులో పీసీఆర్ ఎస్సీ ఎస్టీ చట్టాల కింద నమోదైన కేసుల స్థితిని సమీక్షించారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ వర్గాల భద్రత, సంక్షేమం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో బి. చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్ వి.వి. విక్టర్ బాన్సువాడ, యెల్లారెడ్డి డిఎస్పీలు,పి. వెంకటేష్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

**పిట్లం మార్చి 30(జనం సాక్షి)**



పిట్లం మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన జాదవ్ రాజు (28) ఆదివారం రోజున ఉదయం ఇంటి నుండి తన తుఫాన్ యొక్క ఫైనాన్స్ కట్టడానికి బైక్ పై పిట్లం కు వచ్చి తిరిగి వెళుతుండగా ప్రమాదవ శత్తు బైకు అదుపుతప్పి పొలంలో పడిపోగా ముఖం పైన తీవ్రమైన గాయాలు కాగా రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని కి భార్య మరియు ఇద్దరు పిల్లలు సంతానం కలరు, మృత్తిని తండ్రి జాదవ్ హరి సింగ్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ వెంకట్ రావు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ అమలు చేయొద్దు : ఆర్ రమేష్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 30 (జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోర్స్ అమలు చేయొద్దని ఆర్, రమేష్ జిల్లా కార్యదర్శి, నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లా సంయుక్త కమిటీ. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం గంజ్ కామన్, కార్మికుల అడ్డా వద్ద, కామారెడ్డి లో,మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలనీ,నిజామాబాద్ రూరల్, కామారెడ్డి జిల్లా సంయుక్త కమిటీ,జిల్లా కార్యదర్శి ఆర్, రమేష్ పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్స్,ను తెచ్చి ఏప్రిల్ ఒకటవ తారీకు అమలుకు పూనుకున్నదని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దనీ డిమాండ్ చేశారు. జరుగుతున్న శాసనసభలో లేబర్ కోడ్స్ అమలు చేయకుండా తీర్మానం చేయాలన్నారు. తెలంగాణ జిల్లాలు కుటీర పరిశ్రమగా పిలబడుతున్న వ్యవసాయం తర్వాత అత్యధికంగా బీడీ పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్న బీడీ కార్మికులకు నష్టం జరిగే విధంగా లేబర్ కోడ్లను తీసుకురావడం శోచనీయం. కనీసం బీడీ కార్మికులకు 1000 బీడిలకు 400 రూపాయలు కూలి ఇవ్వాలని, ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పారిశ్రామిక సంబంధాల కోడ్,వేతన కోడ్, సామాజిక భద్రత కోడ్,వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్, ఈ నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు, తీవ్రమైన నష్టదాయకమనీ




అన్నారు. 4, లేబర్ కోడ్ లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును లేకుండా చేస్తుందన్నారు. మహిళలను రాత్రి వేళలో పనిచేసుకునేందుకుఅవకాశం కలిపిస్తుందన్నారు. భవన నిర్మాణంలో ఎక్కువమంది మహిళలే ఉన్నందున వారి భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఇన్ఫోసిస్ అధినేత నారాయణ లాంటి కార్పొరేట్ సంస్థ ఆధిపతులు72 నుంచి 90 గంటలు అంటే 12 నుంచి 14 గంటలపాటు పనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలు ఇస్తున్నారు. ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో పనిగంటలు పెరిగే ప్రమాదమున్నదని వారన్నారు. కార్మిక సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఏప్రిల్ ఒకటి నుండి లేబర్ కోడ్స్ ను అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందన్నారు. 2020 లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్ ల ను, రూపొందించింది. ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తేవడాన్నీ దేశవ్యాప్తంగా కార్మికులు కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వారన్నారు. ఈకార్యక్రమంలో, ఉపాధ్యక్షులు ఎ, ప్రకాష్,నాయకులు, గోపాల్, బల్ నర్సు, బలరాం, కార్మికులు, నర్సిములు, కె, గొండమ్మ, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులు ప్రారంభం



**పిట్లం మార్చి 30(జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని హస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో సిసి రోడ్డు పనులకు సర్పంచ్ లావణ్య భాస్కర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను నివారించేందుకు పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుస్తీ మే సవాల్

**పిట్లం మార్చి 30 (జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ గ్రామ పంచాయతీలో ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరీగా ఉత్కటంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు పక్కా మండలాల నుండి కాక మహారాష్ట్ర, కర్ణాటక నుంచి పోటీదారులు వచ్చారు ఎంతో ఉత్కటంగా జరిగిన పోటీల్లో, చివరకు గోద్మేగాం గ్రామానికి చెందిన యువకుడు విజేతగా నిలిచాడు కుస్తీ పోటీలు నిర్వహించడం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్నది. వేలాదిమంది జనం ఈ పోటీలను వీక్షించేందుకు తరలివచ్చారు. టెంకాయతో ప్రారంభమైన ఈ పోటీలు 5,000 రూపాయలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రామ్ రెడ్డి ఉప సర్పంచ్ సాయినాథ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# భగవంతుని దయతో అందరూ బాగుండాలి

## ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్

**ఆర్మూర్, మార్చి 31( జనంసాక్షి )**

:ఆర్మూర్ పట్టణంలోని ప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ సిద్దులగుట్ట శ్రీ నవనాథ సిద్దేశ్వర స్వామి వారిని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ నవనాథ సిద్దేశ్వరుని పల్లకి సేవలో ఆయన పాల్గొన్నారు. అనంతరం శ్రీ దుర్గాదేవి అమ్మవారిని, శ్రీ సీతారాములను దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ భగవంతుడు దయతో అందరూ బాగుండాలని కోరుకుంటున్నానని అన్నారు. సిద్ధుల గుట్టకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు వస్తున్నారని, మనమందరం కలిసి రాబోయే రోజుల్లో సిద్దుల గుట్టను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఈ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాంప్రసాద్, గంగ మోహన్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలి

## ఆర్జీ-2 జీఎం ఆఫీసు కార్యాలయం ముందు టీబీజీకెఎస్ ధర్నా

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దురద్దేశపూర్వకంగా నిలుపుదల చేసిన సింగరేణి మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని సోమవారం ఆర్జీ-2 జిఎం ఆఫీస్ ముందు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భారీ ధర్నా చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐ. సత్యం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగాలని ప్రకటిస్తే కొన్ని దొంగ సంఘాలు కోర్టుకు వెళ్లి ఆ సర్కులర్ ను కొట్టివేయించిన క్రమంలో కారుణ్య నియామకాల పేరుమీద వారసత్వ ఉద్యోగాల్ని అమలు చేయించి 14వేల పైచిలుకు ఉద్యోగాలను ఇచ్చిన చరిత్ర టీబీజీకెఎస్‌కే ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి 100శాతం రిజల్ట్‌తో కార్మికులందరికీ ఉద్యోగాలు ఇస్తానని సింగరేణి కార్మిక వర్గానికి మాట ఇచ్చి, గత సంవత్సర కాలంగా బోర్డు నిర్వహించ కుండా రెండు వేల పైచిలుకు కార్మికుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నార న్నారు. మెడికల్ బోర్డు రద్దుచేసి దురుద్దేశంతోనే ఈ రకంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏటీఎం పర్సనల్ అరవిందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు డి .సురేందర్, మామిడి తిరుపతి, హరిప్రసాద్, బాదే రవితేజ, వెంకటేష్, దాసరి శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి కోసం సొసైటీలు నిర్విరామ కృషి చేస్తున్నాయి

## ❑లాభాల బాటలో సుల్తానాబాద్ పి ఎ సి ఎస్ ❑ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, మార్చ్ 30 ( జనం సాక్షి) :**
రైతుల అభివృద్ధి కోసం నిరంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక పిఏసిఎస్ లో 132 వ సర్వ సభ్య సమావేశం యన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. తేది 01-10-2025 నుండి 28-03-2026 వరకు జరిగిన ఆదాయ, వ్యయాలను సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్ సమావేశంలో చదివి వినిపించారు. 2026-27 సంవత్సరం అంచనా బడ్జెట్ ను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పలు అంశాలపై తీర్మానలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సుల్తానాబాద్ సొసైటీ వివిధ రకాల వ్యాపారాలను నిర్వహిస్తూ రైతులకు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తుందని రైతులకు సంబంధించిన పూర్తి ఫెర్టిలైజర్ ఎరువులు అందుబాటులో ఉంచుతూ రైతులకు ఎల్లవేళలా సేవలందిస్తుందని అలాగే సూపర్ మార్కెట్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సేవలందిస్తుందని త్వరలో పెట్రోల్ పంప్ ప్రారంభించి రైతులకు మరింత చేరువ కానుందని అన్నారు. ఈ కార్యక్రమం లో



మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ ఉస్తేము గణేష్, కౌన్సిలర్స్ గాజుల రాజ మల్లయ్య, కందునురి సమత,గరిగే శోభ రాణి, వర ప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, సిద్ద తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ లక్ష్మి నారాయణ, బావు రాజేందర్ మాజీ పాలక వర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ లు సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.నూతన మున్సిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన నూతన



మున్సిపల్ పాలకవర్గాన్ని పిఏసిఎస్ కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# అంబేద్కర్ 135వ జయంతోత్సవ కమిటీ చైర్మన్గా న్యాతరి ప్రభాకర్. ప్రధాన కార్యదర్శిగా కన్నూరి ప్రభాకర్

**సుల్తానాబాద్,మార్చి 30 (జనంసాక్షి) :**
డాక్టర్ బి.ఆర్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతోత్సవ కమిటీ చైర్మన్గా సీనియర్ అంబేద్కర్ నాయకులు న్యాతరి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన



కార్యదర్శి గా మియ్యాపూర్ గ్రామానికి చెందిన కన్నూరి ప్రభాకర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా, చిలుక రాజేశం, ఆరేపల్లి రాకేష్, ఆరెపల్లి రాహుల్, లింగంపల్లి కొమురయ్య, ఆవు నూరి సదయ్య, కార్యదర్శులుగా చిలుముల ప్రదీప్ పల్లె శ్రీనివాస్ చింతల ధర్మయ్య ఎనగందుల నాంపల్లి ఆసంపల్లి కనకయ్య కోశాధికారిగా ఆర్నకొండ నర్సయ్య సహాయ కార్యదర్శిలుగా తిప్పారపు లక్ష్మణ్ మారుపాక రాజేశం కాంపల్లి రాజేశం మేకల కార్తీక్ యాదగిరి పర్వతం యాదగిరి ఆరెపల్లి అమర్ తిప్పారపు రాజయ్య కవ్వంపల్లి సంపత్ న్యాతరి రవీందర్ కన్నం గంగయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాయిళ్ల నందు, కల్వల శంకర్ కల్లేపల్లి శంకర్ కనకం శంకర్ తదితరులు ఎన్నిక కాగా ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్, చింతల రాజు, కల్వల శంకరమ్మ ఓదెలు, గౌరవ అధ్యక్షులుగా మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్,గౌరవ ముఖ్య సలహాదారులుగా క్యాధాసి చంద్రమౌళి,సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి శ్రీనివాస్,న్యాతరి శ్యాంసుందర్, కల్వల శ్రీనివాస్,బొల్లం లక్ష్మణ్, కోడి కనకయ్య,ఆరేపల్లి ఇలా రావు, కోదాటి రాజ కొమురయ్య,న్యాయ సలహాదారులుగా కోడం అజయ్,రుద్రారపు నరసయ్య,మేకల తిరుపతిరెడ్డి,తదితరులు ఎన్నికయ్యారు.

# డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని తిరిగి అప్పగించిన దంపతులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన మహిళ



**పెద్దపల్లి,మార్చి 30(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకు చెందిన శ్రీమతి వరహగిరి శైలజ, భర్త వెంకటరావు దంపతులు సోమవారం కలెక్టరేట్ లో ప్రభుత్వంచే మంజూరైన డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని స్వచ్ఛందంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు తిరిగి అప్పగించారు.తమ పిల్లలు సాఫ్ట్వేర్ ఉద్యోగం లో స్థిరపడిన నేపథ్యంలో తమకు ఈ గృహం అవసరం లేదని భావించి, వేరే నిరుపేద కుటుంబానికి కేటాయించాలని సోమవారం రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహాన్ని తిరిగి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అవసరం లేకపోయినా ప్రభుత్వ ఆస్తిని తిరిగి ఇచ్చిన శ్రీమతి శైలజ దంపతులు నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అవసరమైన వారికి అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వొడ్నాల రవీందర్

**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 46 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, వొడ్నాల రవీందర్ లు , ఉపాధ్యక్ష పదవికి ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్ పోటీపడ్డారు. అధ్యక్షుడు గా వొడ్నాల రవీందర్ కి 24 ఓట్లతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడు గా ఆవుల శివకృష్ణ కు 24 ఓట్లతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా వడ్లకొండ రవి కిరణ్, లైబ్రరీ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గూడూరి దివాకర్ రావు, ఆవుల లక్ష్మి రాజం, మాడూరి ఆంజనేయులు, డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, పదాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి ,, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సామల రాజేంద్ర ప్రసాద్, ఆరెల్లి రాములు, వేముల స్నేహ, మాడూరి పృథ్వీ, పూజ, ఆకారపు రామకృష్ణారెడ్డి లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఓడ్నాల రవీందర్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సుల్తానాబాద్ కు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా గెలిచిన నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజీపీ దూడం ఆంజనేయులు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.






# పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఊర చెరువు కట్టను ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుటకు ఎమ్మెల్యే నిధుల నుండి8.508 ఎనిమిదిన్నర కోట్ల రూపాయలు అమృత్ 2.0 యాక్షన్ ప్లాన్ లో నుండి మూడు కోట్ల రూపాయల తో డెవలప్ చేయుట కొరకు అమృత్ కాంట్రాక్టర్స్ వచ్చి చెరువు కట్టను మెజర్మెంట్ తీసుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ,కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు,రమేష్ పర్యవేక్షించారు.

# శ్రీవాణి పిజి కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు

- ○ డిగ్రీ విద్యార్థులకు చదువుతోపాటు స్కిల్స్ కూడా ముఖ్యం
- ○ రేకులపల్లి శశాంక



**సుల్తానాబాద్,మార్చి 30(జనంసాక్షి) :**
నర్సయ్య పల్లి లోని విజయ ఏసి ఫంక్షన్ హాల్,ఫోటో ఫామ్లో శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల వార్షికోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల స్కిల్స్ పెంపొందించడానికి అనేక కార్యక్ర మాలు చేపడుతున్నామని తెలిపారు.డిగ్రీ విద్యార్థులకు చదువుతోపాటు స్కిల్స్ కూడా ముఖ్యం , తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ, కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థినిలు చదువుతున్నారు, విద్యార్థినులు తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయా లని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులు సాధించిన మార్కులు , విద్యా సంవత్సరం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను వార్షిక నివేదిక లో సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలతో ఆహుతులను అలరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండారి కమలాకర్,బాలసాని శ్రీనివాస్,అధ్యాపక బృందం,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# కాసులపల్లి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ గద్దల రాజశేఖర్

**పెద్దపల్లి,మార్చి 30 (జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం లోని కాసులపల్లి గ్రామంలో సోమవారం (ఈ జీ ఎస్) నుండి రూ.5 లక్షలు , (ఎస్సీ సబ్ ప్లాన్ )రూ.9.50 లక్షల వ్యయం తో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ గద్దల రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల హరీష్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి

## జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30, (జనంసాక్షి) :** విద్యార్థులు చదువు పై శ్రద్ధ పెడితేనే ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చని, చదువులతో భవిష్యత్తు ఎంతో బాగుంటుందని బాగా చదువుకుంటే తల్లిదండ్రుల ఆశాయాలు కూడ సాధించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యార్థులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈఎంఆర్ఎస్ విద్యాలయంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లు పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, తరగతి, వసతి గదులను పరిక్షించారు. ఆహారాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవుతుండగా, కలెక్టర్ వారితో మాట్లాడి పలు సూచనలు చేశారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. బాగా చదువుకుంటునే తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.







# సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత

○అరైవ్ అలైవ్ ఫేజ్-3లో భాగంగా ఎంవీటీసీలో రోడ్డు భద్రత అవగాహన

○పెద్దపల్లి డీసీపీ బీ. రాంరెడ్డి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 30 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,తెలంగాణ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు చేపట్టిన "అరైవ్ అలైవ్ ఫేజ్-3" కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆర్జీ-2 ఏరియా ఎంవీటీసీలో టౌటౌన్ సీఐ ఎన్. ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బీ. రాంరెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "అరైవ్ అలైవ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డుభద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. ప్రజా ప్రగతి ప్రణాళికలో భాగంగా ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సులు, వైద్య శిబిరాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువత చెడు స్నేహాలు, ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, చదువు,కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాజ్ బంజారా (ప్రవచనకర్త) ఎస్.పి. నాయక్, -2 సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్, వి.టి.సి. ఇంచార్జ్ విశ్వనాథ్ రెడ్డి, కార్మికులు, యువత, అధికారులు పోలీస్ సిబ్బంది కనుకయ్య, రాజయ్య, సందిప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్



**సుల్తానాబాద్,మార్చి 30 (జనంసాక్షి) :** కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండి ప్రాథమిక దశలోనే ని కోవాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ సూచించారు. సోమవారంఎల్ సి డి సి సర్వేలో భాగంగా ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 5 వరకు జరుగుతున్న ఇంటింటి కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని సోమవారం, రాష్ట్ర పరిశీలకులు డా. రాజు సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా పి ఎచ్ సి గర్రెపల్లి పి ఎచ్ సి రాఘవపూర్ కేంద్రాల పరిధి లోని సుగులంపల్లి, పెద్దకల్వల గ్రామాలలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి, ఫీల్డ్ సిబ్బందికి తగు సూచనలు అందించారు. తదుపరి పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల కార్యాలయంలో ఎల్ సి డి సి కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా శాశ్వత అంగవైకల్యాన్ని నివారించవచ్చని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, కుష్టు రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. భారతదేశం నుండి కుష్టు వ్యాధిని 31 మార్చి 2027 నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శరీరంపై మొద్దుబారిన మచ్చలు లేదా రాగి రంగులో కనిపించే మచ్చలు ఉన్నవారు వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని, లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఉచిత చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకుల బృంద సభ్యులు సకల రెడ్డి వెంకటేశ్వర చారి,సురేందర్ ,డి పి ఎం ఓ లు బి. దేవి సింగ్ కె. రమేష్ పాల్గొని సూచనలు అందించారు.



## నూతన వధువరులకు వస్త్రాల పంపిణి

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ఓమౌజయ ప్రజ్ఞాన క్షేత్రం వారు వివాహం చేసుకుంటున్న ప్రతి ఆడబిడ్డకు నూతన వస్త్రాలను పంపిణీ చేస్తారు. దీనిలో భాగంగా సోమవారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన చికోటి శైలజ, పత్రి శైలజలకు సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. క్షేత్రం నిర్వకులు సిద్ధ మాట్లాడుతూ లోకకళ్యాణార్థం ఓమౌజయ మహా గురువు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని దానిలో భాగంగా ఆడపడుచులకు ఓమౌజయ ఏకోపాసన మహాధర్మం తరపున నూతన వస్త్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.

# సుల్తానాపూర్ లో అంజనేయ స్వాముల భారీ బైక్ ర్యాలీ

**ఎలిగేడు,మార్చి 30(జనంసాక్షి) :** ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామంలో సోమవారం హనుమాన్ మాల ధరించిన భక్తులు బైకులతో భారీగా ర్యాలి నిర్వహించారు. సుమారు 70 మంది హన్మాన్ మాల ధరించిన స్వాములు ఈ ర్యాలీలో పాల్గొని గ్రామంలోని వాడవాడలా ప్రదర్శనలు ఆకర్షంగా హన్మాన్ భక్తులు జై శ్రీరామ్ ,జై హన్మాన్ నినాదాలతో గ్రామం అంతా భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ భక్తుల ర్యాలి గ్రామ ప్రజలలో ఆధ్యాత్మిక ఉత్సహాన్ని కలిగిసింది గ్రామస్తులు భక్తుల ర్యాలీకి స్వాగతం పలుకుతూ భక్తులను అభినందించారు.



# ప్రజల అభిప్రాయం ప్రకారమే కాంగ్రెస్ పాలన

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**ఎల్లారెడ్డిపేట, మార్చి 30, (జనంసాక్షి) :** నిరుపేదలు మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ప్రజల అభిప్రాయం ప్రకారమే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేరా బేగంతో కలిసి సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించి ఇందిరమ్మ నూతన గృహాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మహిళాలను కోటీశ్వరులను చేయాలనే స్వకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. నియోజికవర్గానికి 37,00 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యన్నారు. ఈ నెల ఆఖరి వరకు ఇంకో వేయి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్కే సాహెబ్, పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు, నంది కిషన్, వంగ శ్రీకాంత్ రెడ్డి, ద్యాగం నారాయణ, గంట వెంకటేష్, గుర్రపు రాములు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మిరియాలకార్ చందులు పాల్గొన్నారు. అల్మాస్‌పూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ నాగెళ్ళి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. సిరిసిల్ల సురేష్ 15000, నేరెళ్ల దివ్య 60,000, సింగరేణి మల్లేశం 30,500, తలారి లచయ్య 20,000 రూపాయాల చెక్కులని అందించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామాశాఖ అధ్యక్షుడు సొనవేని రాజయ్య, వ్యవసాయ మార్కెట్ కమటీ చైర్మన్ చెట్టిపల్లి బాలయ్య, మండల యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేషన్ వూచ్చిడి పవన్ రెడ్డి, ఉప సర్పంచ్ కొర్రీ అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిసిల్ల సురేష్, పోరెడ్డి చంద్రరెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు.





## కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 3 ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం విజయవంతం

**కరీంనగర్ టౌన్ మార్చి 30 ( జనంసాక్షి)**

కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్లు 1, 3 ఆధ్వర్యంలో కొక్కరకుంట, వన్నారం గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. 7వ రోజు గ్రామాల్లో 235, 189 కుటుంబాలపై సామాజిక–ఆర్థిక సర్వేలు నిర్వహించి రిపోర్టులు సమర్పించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ, శాతవాహన విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డా. ఈ. మనోహర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. సర్పంచ్‌లు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొనగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి

### లంబాడిపల్లెలో ఇందిరమ్మ ఇంటిని సందర్శించిన ఎంపిడిఓ విజయ్ కుమార్..

**చిగురుమామిడి మార్చు30(జనంసాక్షి):** అర్హులైన పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి



చేయాలని ఎంపీడీవో విజయ్ కుమార్ లబ్ధిదారులకు తెలిపారు.సోమవారం లంబాడిపల్లె గ్రామ సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు చామంతుల లచ్చవ్వ ఇంటిని వారు పరిశీలించి అభినందించారు.లంబాడిపల్లె గ్రామానికి 8ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయని, ఇందిరమ్మ ఇళ్లతో పాటు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని స్పష్టం చేశారు.ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నమని,ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులను సంప్రదించాలని ఎంపీడీవో కోరారు.రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని ఎవరు అధర్యపడవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పింగిలి సంపత్ రెడ్డి,మంద కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో అండగా..!

### మిత్రుల సహకారంతో 21,000 ఆర్థిక సహాయం అందించిన బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి

**మంథని, ( జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ బోయిన్ పేట్ కి చెందిన మూగ ఆకాష్ ప్రమాదానికి గురి అయి కరీంనగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చిన ఆకాష్ ను బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి పరామర్శించి వారి కుటుంబానికి తన మిత్రుల సహాయ సహకారంతో జమ చేసిన 21,000/–వేల రూపాయలను అందించి వారికి అండగా నిలిచారు. నిస్వార్థంగా సహాయం అందించిన అపెక్స్ హాస్పిటల్ డాక్టర్ భరత్ రెడ్డికి బోయిన్ పేట్ యువతకు, తన మిత్రులకు క్రాంతి సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడ బోయిన్ పేట్ లో ఎవరు ఆపదలో ఉన్న వారికీ అండగా నిలుస్తూ ప్రతి కుటుంబానికి తనకు తోచిన సహాయం అందిస్తున్న పోతరవేని శ్రీలతక్రాంతి ని బోయిన్ పేట్ వాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## అంజన్న హుండీ ఆదాయం 74 లక్షలు

**మల్యాల మార్చి 30 (జనంసాక్షి )**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను అధికారుల సమక్షంలో 30వ తేదీ సోమ వారం రోజున శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 13 హుండీలు 38 రోజులవి విప్పి లెక్కించగా 74,74,174 రూ నగదు,మిశ్రమ బంగారం,మిశ్రమ వెండి బ్యాగులో వేసి సీల్ చేసి తిరిగి ఉండిలో వేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ ఈవో మరియు ఉప కమిషనర్ ఎస్.అంజనారెడ్డి,సహాయక కమిషనర్ సుప్రియ,డివిజన్ పర్యవేక్షకులు దేవాదాయ శాఖ రాజమొగిలి, ఏఈఓ హరినాథ్ ఆలయ ప్రధాన అర్చకులు కపిందర్,రఘు,ఆలయ పరిశీలకులు అశోక్,ధర్మేందర్ ఏఎస్ఐ శ్రీనివాస్ హోంగార్డ్స్ పోలీస్ మహిళా కానిస్టేబుల్,లలిత సేవా ట్రస్ట్ సభ్యులు బ్యాంకు ఉద్యోగులు ఆలయ సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.





## మంత్రి శ్రీధర్ బాబు ని కలిసిన సేగ్గెం రాజేష్

**మంథని, ( జనంసాక్షి ) :**

కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా ఇటీవల నియామకమైన సగం రాజేష్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియమకానికి సహకరించినా మంత్రి శ్రీధర్ బాబు కి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తన వంతు కృషి.. తమ పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా నని సేగ్గెం రాజేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## కరీంనగర్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్‌కు ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్ మార్చి 30 (జనంసాక్షి):**బహుజన సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది ఎమ్ ఏ బేగ్ ఆధ్వర్యంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన గడ్డం లక్ష్మణ్ ను కరీంనగర్ కోర్టు ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయవాదుల



క్షేమం కోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది జనగామ నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో సివిల్ రైట్స్-డే..



**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం కార్పొరేషన్ జనగామ గ్రామం 6వ డివిజన్ లో రెవెన్యూ అధికారులు వీఆర్వో సురేష్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే )ను ఏర్పాటు చెయ్యగ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు కవ్వంపెల్లి సతీష్, 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని–రమేష్ పాల్గొన్నారు.దళితులకు అందే ప్రభుత్వం పథకాలు, మరియు కుల వివక్షత, ఎస్సీ , ఎస్టీలకు చెందాల్సిన న్యామపరమైన హక్కులు దళిత వాడ లల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, దేవాలయ సందర్శించిన సందర్భంగా దళితలకు ఎదురై ఇబ్బందులు, వంటి వాటి పైన అవగాహన కల్పించారు...ఇంకా ఈ కార్యక్రమం లో టు టౌన్ పోలీస్ అధికారులు ఏఎస్ఐ తిరుపతి రెడ్డి, మున్సిపల్ వార్డు స్పెషల్ ఆఫీసర్ సంతోష్, బిల్లు కలెక్టర్ రవి కుమార్,గ్రామ పెద్దలు దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జనగామ రాయాలింగు, జనగామ బొడ్డు మహేందర్, నేతకానీ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్కె నేత,గ్రామ పెద్దలు జువ్వాడి రామారావు, నడిపెల్లి గోపాల్ రావు, గ్రామ మాల సంఘం పెద్దలు ఐత లక్ష్మయ్య, భీమా శంకర్, మేకల నాగరాజు, పంజా అశోక్ గ్రామ నాయకులు డా చక్రపాణి, జనగామ శివకుమార్ ,గుండబోయిన గట్టయ్య,సిద్ద తిరుపతి,భీమా సాగర్,జనగామ సంతోష్,పారిపెల్లి భాగ్యరాజ్, ఇందూరి రాజన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## మడిపల్లి గ్రామం లో జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు పై శిక్షణా కార్యక్రమము..

**జమ్మికుంట, మార్చి 30 (జనవరిసాక్షి):**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలోని రైతువేదిక నందు వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ అఖిల భారత మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగులో మెళకువలు,వ్యవసాయ ఉత్పాదకాల పంపిణి క్షేత్ర స్థాయి ప్రదర్శనను సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. బి.రాంప్రసాద్ మాట్లాడుతూ జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు విధానాన్ని, మొక్కజొన్న లో సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు తెలియచేశారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి జె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయ పరిశోధన స్థానం వారు రైతులకు అందిస్తున్న సేవలతో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని,పురుగు మందులు నిమిత్తంగా వాడాలని సూచించారు. అనంతరం డా. శ్రీనివాస్ రెడ్డి కె వి కె మాట్లాడుతూ రైతులు పంట వ్యర్థాలు కాల్చి వేయకూడదని, మొక్క జొన్న లో వస్తున్న కొత్తకొత్త చీడ పీడల యొక్క సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. తదుపరి సహాయ సహ సంచాలకులు సునీత మాట్లాడుతూ పంటల వైవిధ్యకరణ గురించి తెలియజేస్తూ పంట మార్పిడి యొక్క ఆవశ్యకత వివరించారు.వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి.ఉషారాణి, డా.ఈ. ఉమారాణి మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న రకాలు, విత్తనోత్పత్తి, మొక్కజొన్నలో విలువ ఆధారిత ఉత్పత్తుల పైన అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో 50 మంది షెడ్యూల్ కులాల రైతులకు ఒక ఎకరాకు సరిపడా పురుగుమందులు కోరజెన్,కలుపు మందులు అట్రాజిన్, కాలరీస్ ఎక్స్ట్రా జింక్ ఎత్ద పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ పరిశోధన స్థాన ఏవో పద్మ,మడిపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీ రాంప్రసాద్, సంపత్ కరీంనగర్ మరియు 108 అభ్యుదయ రైతులు







తదితరులు పాల్గొన్నారు.



# సమాన వేతనం చెల్లించాలి

## కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన స్కావెంజర్లు

**ముత్తారం మార్చి 30(జనంసాక్షి)**

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతున్న స్కావెంజర్ల వేతనాలను విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా అందరికి సమావేతనం చెల్లించాలని మండల పాఠశాలల స్కా వెంజర్లు అన్నారు.సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు స్కావెంజర్లకు సమాన వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల స్కా వెంజర్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల స్కా వెంజర్లు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్లను క్రమబద్ధీకరిస్తే జీవితాలు చక్కబడుతాయి అనుకుంటే ప్రభుత్వం నుంచి విద్యార్థుల సంఖ్యలతో కేటాయించినటువంటి వేతనం ఎటు సరిపోవడం లేదని ఆ విధానాని రద్దు చేసి సమాన వేతన విధాన్నన్ని అమలు చేయాలని వారు కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్కా వెంజర్ల కార్మికులకు విద్య సంవత్సరానికి 12 నెలలు పని కల్పిస్తూ ఆ పని దినాలకు సంబందించిన వేతనాలు నేరుగా కార్మికుల బ్యాంక్ ఖాతాలో జామ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం స్కా వెంజర్ల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రంలో మక్కలను ఎకరానికి 40 క్వింటాలు కొనుగోలు చేయాలి

## బోధన్ మహాజన సభలో రైతుల డిమాండ్

**బోధన్, మార్చి 30 ( జనంసాక్షి ) :**

ప్రభుత్వం ఏర్పాటు చేసే మక్కల కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 40 క్వింటాలు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం బోధన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ అఫీషియల్ పర్సనల్ ఇన్చార్జి ఏ రవీందర్ అధ్యక్షతన మహాలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి ఉమాకాంత్ జమ ఖర్చుల పట్టిక మరియు సంఘ లావాదేవీలు చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. ఈ మేరకు రైతులు పలు తీర్మానాలు చేశారు. యూరియా యాప్ ను తొలగించుట లేదా సంఘ పరిధిలోని గ్రామాలు మాత్రమే యాప్ కనిపించలే సవరణ చేయాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎకరానికి 40 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలనీ తీర్మానించారు. రబి పంటల కొనుగోలు విషయములో వేలి ముద్రకి బదులుగా ఓటీపీ అమలు చేయాలని తీర్మానించారు. వడ్ల కొనుగోలు కేంద్రం తొందరగా ఏర్పాటు చేయాలని,. చిన్న సన్నకారు రైతులకు వడ్ల కొనుగోలు విషయములో ట్రాక్టర్ లలో రైస్ మిల్లు నకు తరలించుటకు అనుమతి ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమం లో బోధన్ పట్టణ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ, సంఘ మాజీ అధ్యక్షులు ఉద్మీర్ లక్ష్మణ్, వైస్ ఛైర్మెన్ వీరబద్ర రావు, మాజీ సీడీసీ ఛైర్మెన్ పోతరెడ్డి, సంఘ పరిధిలోని సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పండిత్ రావు, నీలకంఠ రావు, గ్రామ ప్రజలు సంఘ కార్యదర్శి ఉమాకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



# పోతారంలో పౌర హక్కుల దినోత్సవం

**ముత్తారం మార్చి 30(జనంసాక్షి)**

ముత్తారం మండలం పోతారం గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.సర్పంచ్ ఊట్ల చరణ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు.కులమతాలకు అతీతంగా అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఎక్కడా కూడా అంటరాని తనం అసమానతలు లేకుండా మానవులంతా ఒక్కటే అనే విధంగా ముందుకు వెళ్తామని చెప్పారు.గ్రామంలో ఎలాంటి కులవివక్ష అనే మాటలు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరేన్ సాయి,జిపివోలు భాస్కర్,కరుణాకర్,పోలీస్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి తీగల సతీష్ తోపాటు గ్రామస్తులు మహిళాలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో

# అరైవ్ - ఆలైవ్ పై అవగాహన




**కరీంనగర్ క్రైమ్ మార్చి 26 ( జనంసాక్షి)**

కరీంనగర్ లోనీ వన్ టౌన్ స్టేషన్ ఎదురుగా గల కేడీసీసీ బ్యాంకు వద్ద సోమవారం రోజున ట్రాఫిక్ పోలీసులు ఆరైవ్-అలైవ్ పై అవగాహన కల్పించారు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐలు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను సైతం పాటించాలన్నారు.కారు నడిపే వ్యక్తులు కచ్చితంగా సీట్ బెలూన్ ధరించాలని, ఆటో డ్రైవర్లు కచ్చితంగా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అనే విషయాన్ని గమనించి ట్రాఫిక్ నియమాలను పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్, సురేష్, చిన్న నాయక్ తో పాటు ఆటో, కార్ టాక్సీ డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల కేసులో

# 5 గురికి కఠిన శిక్ష

మల్యాల మార్చి 30 (జనం సాక్షి )

మాదకద్రవ్యాల కేసులో ఐదుగురు నిందితులకు 7 సంవత్సరాల కఠిన శిక్ష మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన గాఅ ఎస్సీ ఎన్డిపిఎస్ నెంబర్. 5/2024 (క్రైమ్ నెంబర్. 340/2022) కేసులో అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు,జగిత్యాల జడ్జి సుగాలి నారాయణ 5 నిందితులందరికీ 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు తలా రూ. 10,000 జరిమానా విధించారని ఎస్ఐ నరేష్ తెలిపారు.డిసెంబర్ 23 2022 సంవత్సరం లో నూకపల్లి అర్బన్ కాలనీలో ఎస్సై ఎం.చిరంజీవి నేతృత్వంలోని పోలీసు బృందం,గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుంది. పోలీసులను చూసి మోటర్ సైకిళ్ళపై పారిపోవడానికి ప్రయత్నించగా వారిని పట్టుకున్నారు.నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన ఎస్సై మరియు సిబ్బందిని ఎస్పీ అశోక్ అభినందించారు.

# కార్మిక హక్కుల సంరక్షణకు.. సింగరేణి కార్మికులు ఆందోళనలకు సిద్ధం కావాలి..

## బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం ఏరియా.ఎ, జి.డి.కే.నెం. 11వ ఇంక్లైన్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ( బిఎంఎస్) ద్వారా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి పాల్గొని మాట్లాడుతూ గతంలో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలుపొందిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు పూర్తిస్థాయిలో వైఫల్యం చెందాయని,రాష్ట్ర ప్రభుత్వానికి పరిశ్రమను తాకట్టు పెట్టిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వం రాజకీ రాజకీయ జోక్యాన్ని స్వాగతించిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాలు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించారన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల వైఖరి పరిశ్రమలో కార్మికులు అశాంతితో అసంతృప్తితో ఉన్నారన్నారు. సింగరేణి పరిశ్రమ భవిష్యత్తు, పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల హక్కుల సంరక్షణ అనేదాన్ని మరిచి ప్రభుత్వానికి, యాజమాన్యానికి దాసోహం చేసిన గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల వైఖరిని ప్రశ్నించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు సంస్థను పరిరక్షణ కొరకు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చినారు. జాతీయ సంపద కొరకు కార్మికుల చెమట చుక్కలతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులు, సైన్యంతో సమానమని, సుదీర్ఘమైన చరిత్ర కలిగిన సంస్థలో పనిచేస్తున్న కార్మికులు తెగించి పోట్లాడే తత్వం ఉంటుందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం మానుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనలో అవగాహన కలిగిన నాయకత్వం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ అని, బొగ్గు గనుల సాధన కోసం కృషి చేస్తామని, సింగరేణి గోదావరి పరివాహక ప్రాంతం గోలేటి నుండి సత్తుపల్లి వరకు ఆరు జిల్లాలలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయన్నారు. అన్వేషణ విభాగం,సర్వే డిపార్ట్ మెంట్ నివేదికలు చెబుతున్నాయని,ఖనిజ సంపద తెలంగాణ ప్రాంత గని కార్మికుల ఆత్మగౌరవ సంపదన, సంస్థ అభివృద్ధికి,దేశ ప్రగతికి భూగర్భం నుండి వచ్చే సంపదను రాష్ట్ర ప్రభుత్వ కుట్రలతోటి ద్వంద వైఖరి విధానం వలన కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమ నిర్వీర్యం చేసే కుట్రను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థ మనుగడ అభివృద్ధి పురోగతి కొరకు విస్తరించాలని తీసుకున్న నిర్ణయం, నైనీ బ్లాకు నాణ్యత కలిగిన బొగ్గు నిక్షేపాలు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు ఆర్జించే సంస్థ సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు వాటాల పంపిణీ తో ముసలం పుట్టిన ప్రభుత్వ పరిపాలన విభాగం సింగరేణి కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మికులు చైతన్యం కావాలని, హక్కుల సంరక్షణ, దేశ ప్రగతి సాధించడమే బిఎంఎస్ లక్ష్యముగా పనిచేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ.51,149 వేల కోట్లు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు.తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్



కార్పొరేషన్ లిమిటెడ్, టి ఎస్ పి సి సి తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు రూ. 51,149 వేల కోట్ల చెల్లించుటకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన మేడ అజయ్ కుమార్ సీనియర్ మైనింగ్ సర్దార్, రేగుల తిరుపతి జనరల్ అసిస్టెంట్ యానిమేషన్ లో చేరిన కార్మికులకు ఆహ్వానం పలికిన బిఎంఎస్ శ్రేణులు.

**నూతన పిట్ కమిటీ ఎన్నిక:**

పిట్ కార్యదర్శిగా వేల్పుల లక్ష్మణ్ బిట్ శార్పనర్, సహాయకార్యదర్శిగా దొంతుల కుమార్ స్వామి, బిట్ శార్పనర్ 20 మంది ప్రతినిధులతో కమిటీ పత్రాన్ని కాలరీ మేనేజర్ కు అందజేశారు. ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొన్నమనేని వేణుగోపాలరావు, ఉప ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్, కేంద్ర కార్యదర్శి ఆకుల హరిణ్ , సెంట్రల్ ట్రెజరర్ సాయవేణి సతీష్, ఏరియా కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి, ఆర్ జీ.ఎఎ ఉపాధ్యక్షులు, తాట్ల లక్ష్మయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, బొజ్జపల్లి నాగరాజు, నీలం శ్రీనివాస్,ఆకుల కోటేష్, బెల్లంకొండ ముత్యంరావు తదితరులు పాల్గొన్నారు.

